మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

ఆదివారం SUNDAY 20.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 8+12+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 8+12+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 295 ‖ వెల (Price) రూ.8.00 | సప్తమి


ఆదివారం, సూర్యోదయం: 5-57, సూర్యాస్తమయం: 6-33. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి రాత్రి 7-01 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ పగలు 11-48 వరకు, తదుపరి ఉత్తరాషాఢ. వర్జ్యం: రాత్రి 8-03 నుంచి రాత్రి 9-42 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-58 నుంచి సాయంత్రం 6-32 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-51 నుంచి సాయంత్రం 5-42 వరకు. అమృతకాలం: ఉదయం 6-42 నుంచి ఉదయం 8-24 వరకు.


నిపుణ — పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


25 BRS కౌంట్‌డౌన్ 7

# పైసల్లేవ్.. లేనే లేవ్!


## రాష్ట్ర ఆర్థికం అస్తవ్యస్తం.. పడిపోయిన ప్రజల కొనుగోలు శక్తి

## డీలా పడిన తెలంగాణ

- ఆగిన సంక్షేమ పథకాల ప్రభావం
- మార్కెట్‌లో క్షీణించిన డిమాండ్
- అమ్మకాల్లేక పడిపోయిన ధరలు
- ద్రవ్యోల్బణం తగ్గిందని గొప్పలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు
- కీలక రంగాల్లోనూ నిండిన నిస్తేజం
- అప్రమత్తం కాకుంటే సంక్షోభమే!



నాడు పరాయి పాలనలో దగాపడిన తెలంగాణ.. నేడు స్వపరిపాలనలో డీలా పడింది. రాష్ట్రంలో మారిన ప్రభుత్వానికి తగ్గట్టుగానే ఆగిన సంక్షేమంతో ఆర్థిక పరిస్థితులూ తలకిందులయ్యాయి. చేతిలో పైసల్లేక తగ్గిపోయిన ప్రజల కొనుగోలు శక్తి.. మార్కెట్‌లో క్షీణించిన డిమాండ్‌కు అద్దం పడుతున్నది. అమ్మకాల్లేక ధరలు పతనమైతే.. ద్రవ్యోల్బణం తగ్గిందంటూ సర్కారు డబ్బా కొట్టుకొనే దుస్థితి ఏర్పడింది. ఇకనైనా అప్రమత్తం కాకపోతే తీవ్ర ఆర్థిక సంక్షోభమేనంటూ నిపుణుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.




జీఎస్‌డీపీ ర్యాంకుల్లో దిగజారిన తెలంగాణ రాష్ట్రం

- ■ 2024-25 జీఎస్‌డీపీ అంచనా (రూ.లక్షల కోట్లలో)
- ■ 2022-23 జీడీపీ తలసరి ఆదాయం (రూ.లక్షల్లో)
- ■ జాతీయ జీడీపీలో వాటా (శాతాల్లో)

(అంకం సంతోష్)

హైదరాబాద్, ఏప్రిల్ 19: దేశంలోనే ధనిక రాష్ట్రంగా విరాజిల్లిన తెలంగాణ వైభవం ఇప్పుడు మసకబారిపోయింది. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. రాష్ట్రంలో ఎప్పటికీ, ఎవ్వరూ ఊహించని మార్పునే తీసుకొచ్చింది. అవును.. పైసల్లేక, కొనుగోలు శక్తి అడుగంటి రాష్ట్ర ప్రజానీకం అల్లాడిపోతున్నది మరి! మార్కెట్‌లో డిమాండ్ పడిపోయి ధరలు తగ్గుతుంటే, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశామంటూ సర్కారీ పెద్దలు గొప్పలు చెప్పుకొనే దుస్థితి దాపురించింది.. ధరల తగ్గుదలకు, డిమాండ్ క్షీణతకు మధ్య తేడా తెలియని అయోమయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదా? అన్న సందేహాలూ తలెత్తకపోవు! అసలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఏమైంది? ఎందుకింతలా అస్తవ్యస్తంగా తయారైంది?

**ఇదీ సంగతి..**

రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని చూసి నవ్వాలో.. ఏడ్వాలో.. తెలియట్లేదన్నది ఆర్థిక నిపుణుల అభిప్రాయం. వాపును చూసి బలుపు అని జబ్బలు చరుచుకునేవారు గద్దెనెక్కితే పరిస్థితి ఇలాకాకుంటే ఎలా? ఉంటుందన్నది వారి ఉద్దేశం మరి. ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల ఆదాయం గత ఏడాదిన్నర కాలంగా బాగా తగ్గిపోయిందన్నది మెజారిటీ విశ్లేషకుల మాట. అంతకుముందున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. రకరకాల సంక్షేమ పథకాలను అమలు చేయడంతో అందరి దగ్గర పైసలుండేవని, దీంతో అవసరాలు తీర్చుకునేవారని అంటున్నారు. ప్రధానంగా రైతుబంధు వంటి పథకాలు.. తెలంగాణ గ్రామీణుల జీవన ప్రమాణాలను ఎంతో పెంచాయన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతుండటం గమనార్హం. కానీ ఇప్పుడున్న రేవంత్ సర్కారు రైతుబంధు పేరును మార్చిందే తప్ప అందులోని 'భరోసా'ని మాత్రం రైతన్నలకు ఇవ్వలేకపోయిందన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. నాడు నిండు కుండల్లా దర్శనమిచ్చిన ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కాలువలు ఇప్పుడు కరువుకు కాసారాలుగా కనిపిస్తున్నాయి. పచ్చని పంట పొలాలు ఎండిపోతుంటే.. రైతన్నల ఊపిరి బలవంతంగా ఆగిపోతున్నది. అయినా ఆ మూస రాజకీయాలు మారవు. ఏదిఏమైనప్పటికీ పెట్టుబడి సాయం అందక, ఎరువులు దొరకక, సాగునీరు లభించక, మద్దతు ధరలు దక్కక.. మళ్లీ వ్యవసాయం దండగన్న రోజులు రావడం ఎవ్వరూ ఆహ్వానించలేని, ఆశించకూడని మార్పే. ఈ వైఫల్యమే వ్యవసాయ ప్రధాన ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని, రైతులకు ఆదాయం దూరం చేసిందని విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ప్రజాపాలన › 2వ పేజీలో

# అమ్మకానికి న్యాక్ భూములు?


## భవనాన్ని కూడా తొలగించే యోచన!

**ఎకరం రూ.100 కోట్ల చొప్పున 60 ఎకరాలు విక్రయించే ప్లాన్**

**కేసీఆర్ హయాంలో జిల్లాల్లో సైతం న్యాక్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు**



హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): నిధుల సమీకరణకు భూముల అమ్మకమే పనిగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన భూములపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. హెచ్‌సీయూ భూముల విక్రయ వ్యవహారం బెడిసికొట్టడంతో హైటెక్‌సిటీలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ఆధీనంలో ఉన్న సుమారు 60 ఎకరాల భూమిని విక్రయించేందుకు ప్రణాళిక వేస్తున్నట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ భూములను అమ్మేస్తే కనీసం రూ.6,000 కోట్లు వస్తాయని ప్రభుత్వ అంచనా. న్యాక్ భవనాన్ని కూడా తొలగించి మరేదైనా ప్రాంతంలో న్యాక్ కార్యకలాపాలను కొనసాగించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. నిర్మాణరంగం కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నిర్మాణ రంగానికి పరిచయం చేసేందుకు, కార్మికుల నుంచి చీఫ్ ఇంజినీర్ల వరకు తగిన శిక్షణనిచ్చేందుకు › 2వ పేజీలో



ట్రిపుల్‌ఆర్ భూసేకరణలో

## ట్రబుల్!

- పరిహారం పెంచితేనే భూములు ఇస్తామంటున్న రైతులు
- ఎకరం ధర రూ.50 లక్షలుంటే, రూ.12లక్షల పరిహారమా?
- బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం చెల్లించాలని డిమాండ్
- న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రైతులు, స్టే విధించిన కోర్టు
- ప్రభుత్వమే చొరవ చూపాలని ఎన్‌హెచ్‌ఏఐ సూచన › 2

# రాజీవ్ యువ వికాసం బ్యాంకు సమ్మతిస్తేనే..




- సిబిల్ స్కోర్ ప్రాతిపదికకే బ్యాంకర్ల మొగ్గు
- సబ్సిడీ పోగా మిగతా రుణం కూడా వడ్డీకే
- 10 నుంచి 12 శాతం వడ్డీ ఉండే అవకాశం
- బ్యాంకుల తీరు.. షరతుల ఫలితంగా
- గతంలో లింకేజీ స్కీముల తొలగింపు
- బీఆర్‌ఎస్ హయాంలో పూర్తి సబ్సిడీ

## లేదంటే రుణం మంజూరు డౌటే!

హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం ఊదరగొడుతున్న రాజీవ్ యువవికాసం పథకం కింద సబ్సిడీ రుణాలు పొందాలంటే ఎన్నో అడ్డంకులను దాటాల్సి వస్తున్నది. తొలుత బ్యాంకర్లు సమ్మతిస్తేనే ఈ పథకం కింద రుణం పొందే అవకాశం ఉంటుంది. తర్వాత సిబిల్ స్కోర్ ప్రామాణికంతోనే బ్యాంకు అధికారులు లబ్ధిదారుల ఎంపికకు ఆమోదం వేస్తారని తెలుస్తున్నది. సిబిల్ స్కోర్ ఆశించిన స్థాయిలో లేకుంటే సబ్సిడీ రుణం అందని ద్రాక్షగానే మిగులుతుంది. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కాకుండా మిగతా మొత్తం నిధులకు వడ్డీ భారం పడనున్నది. అది కూడా 10 నుంచి 12 శాతం వడ్డీ ఉంటుందని అధికారులే వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ తదితర వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ › 2వ పేజీలో

# భూ భారతి.. ప్రైవేటుకు హారతి!

- నాడు ధరణి నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించడాన్ని తప్పుబట్టిన కాంగ్రెస్ నేతలు
- నేడు మళ్లీ ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలు.. త్వరలో టెండర్లు పిలుస్తామన్న పొంగులేటి
- బీఆర్‌ఎస్‌ది 100% కరెక్టేనని ఒప్పుకున్నట్టేగా?.. భూభారతి పోర్టల్‌తో సర్కారు బంతాట
- ఇప్పుడు ప్రారంభించింది తాత్కాలిమేనట!.. కొత్త వెబ్‌సైట్ ఏర్పాటుకు ఏడాది పట్టే చాన్స్
- వెబ్‌సైట్ పూర్తిగా సిద్ధం కాకుండానే.. హడావుడిగా ఎందుకు ప్రారంభించినట్టు?
- పోర్టల్‌ను ప్రారంభించి 'పైలట్' అంటే ఎలా? సర్కారు తీరుపై అనేక అనుమానాలు




› 3





